TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక :28 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శుక్రవారం.22.08.2025 పేజీలు : 8, వెల:రూ.2.00




## మూసీ సుందరీకరణ పేరుతో దోపిడీకి యత్నం



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకోవడానికి సిద్ధమవుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం మూసీ అభివృద్ధి కోసం అన్ని ఏర్పాట్లు చేసి, మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టిమేట్స్‌ను భారీగా పెంచి దోపిడీకి తెరలేపిందని ఆరోపించారు. గురువారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా గోదావరి నీళ్లను హైదరాబాద్‌కు దగ్గరలోని కొండపోచమ్మ సాగర్‌కు తెచ్చింది కేసీఆర్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. అలాగే, కొండపోచమ్మ సాగర్ నుంచి గండిపేట చెరువుకు గోదావరి నీళ్లను తరలించడానికి 2022 లోనే రూ.1,100 కోట్లతో ప్రతిపాదనకు ఆమోదం కూడా కేసీఆర్ ప్రభుత్వమే ఇచ్చిందని గుర్తు చేశారు. మూసీ నదిలో చేరే 2 వేల ఎమ్ఎల్‌డీ మురుగు నీటిని శుద్ధి చేయడం కోసం మొత్తం 36 ఎస్టీపీల (సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్) నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేసిందీ కేసీఆర్ ప్రభుత్వమేనని తెలిపారు. మూసీ నదిలో 5 కిలోమీటర్ల మేర నాగోల్ ప్రాంతంలో సుందరీకరణ పనులు చేపట్టి, మూసీ నది ఒడ్డున ఉప్పల్ భగాయత్‌లో శిల్పారామాన్ని ఏర్పాటు చేసిందీ గత ప్రభుత్వమేనని వివరించారు. ఢిల్లీకి మూటలు పంపుతూ తమ పదవిని కాపాడుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం తాపత్రయ పడుతోందని, దానికి 'నగర అభివద్ధి' అనే అందమైన ముసుగు వేసుకుందని విమర్శించారు. వాటన్నింటినీ తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. కాళేశ్వరంపై అబద్ధాలు చెబుతూ, మరోవైపు అదే ప్రాజెక్టు నుంచి నీళ్లను వాడుకుంటామనడం కాంగ్రెస్ నాయకుల ద్వంద్వ నీతికి నిదర్శనమని తెలిపారు.

## ఇండియా బ్లాక్ ఉపరాష్ట్రపతి అభ్యర్థి నామినేషన్ దాఖలు



న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: ప్రతిపక్ష ఇండియా బ్లాక్ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. గురువారం పార్లమెంట్‌లో రిటర్నింగ్ అధికారి, రాజ్యసభ సెక్రెటరీ జనరల్ సిపి మోడీకి నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సీపీఐ(ఎం) ఎంపీలు కె.రాధాకృష్ణన్, జాన్ బ్రిట్టాస్, ఎస్పీ అధినేత శరద్ పవర్, ఎస్పీ కీలకనేత రాంగోపాల్ యాదవ్, డీఎంకే నేత తిరుచ్చి శివ, టీఎంసీ ఎంపీ శతాబ్దిరారు, శివసేన ఎంపీలు సంజరు రౌత్, గణపతి సావంత్, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ తదితరుల సమక్షంలో బి.సుదర్శన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. 160మంది ఎంపీలు ప్రతిపాదిస్తూ, బలపరుస్తూ సంతకాలు చేశారు. రిటర్నింగ్ అధికారి నామినేషన్ పత్రాలను పరిశీలించి, రసీదు స్లిప్‌ను అందజేశారు.

# కొనసాగుతున్న వరద ఉధృతి



భద్రాచలం :అమృత్ తెలంగాణ: వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలు.. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో భద్రాచలం వద్ద ప్రవాహం ఉధృతి కొనసాగుతోంది. శ్రీరామ్‌సాగర్ నుంచి భారీగా వరద వస్తుండటంతో గోదారమ్మ ఉగ్రరూపం దాల్చుతోంది. లోతట్టు ప్రాంత ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు.. మూడో ప్రమాద హెచ్చరికకు చేరువవుతున్న వరదల నేపథ్యంలో అవసరమైన మేరకు పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని సూచిస్తున్నారు.

మూడవ ప్రమాద హెచ్చరికకు చేరువగా..

గురువారం ఉదయానికేగోదావరి నీటిమట్టం 48 అడుగులకు చేరుకోగా.. భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మధ్యాహ్నానికి 50 అడుగుల మార్క్ దాటి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్న గోదావరి ప్రభావంతో జాతీయ రహదారిలో పలుచోట్ల రాకపోకలు నిలిచిపోయాయి. భద్రాచలం నుంచి వెంకటాపురం వెళ్లే జాతీయ రహదారిపై తురుబక, పర్ణశాల, ఆలుబాక, బోధపురం, వీఆర్ పురం గ్రామాల వద్ద రోడ్డుపైకి వరదనీరు వచ్చి చేరింది. దీంతో అధికారులు రాకపోకలను నిలిపివేశారు. మరోపక్క దుమ్ముగూడెం మండలంలోని అనేక ఏజెన్సీ గ్రామాలను వరద చుట్టుమట్టడంతో ప్రజలు పడవలో ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పోలవరం ముంపు గ్రామాలైన కూనవరం, వీఆర్ పురం, చింతూరు మండలాల్లో ఇప్పటికే అనేక గ్రామాలు ముంపునకు గురికావడంతోపాటు ప్రధాన రహదారి పైకి నీరు వచ్చింది. భద్రాచలం నుంచి కూనవరానికి వెళ్లే మార్గం మధ్యలో మురుమూరు వెంకరెడ్డిపేట- నెల్లిపాక వద్ద రాకపోకలు నిలిచిపోయాయి. చింతూరు చెట్టి జాతీయ రహదారి సైతం ముంపునకు గురికావడంతో అంతర్రాష్ట్ర రహదారిని అధికారులు నిలిపివేశారు. వీఆర్‌పురం మండలంలోని అనేక గ్రామాలను గోదావరి వరద చుట్టుముట్టడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోగా అధికారులు లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. గురువారం రాత్రి సమయానికి భద్రాచలం వద్ద 52 అడుగులకు నీటిమట్టం చేరుకోగా మరో అడుగు పెరిగితే తుది హెచ్చరికను జారీ చేయనున్నారు.

అయితే, ఎగువ ప్రాంతంలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో శుక్రవారం ఉదయం నుంచి గోదావరి కొంత మేరకు తగ్గే అవకాశం ఉందని జల వనరుల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

## ప్రతిష్టాత్మకంగా మేడారం జాతర



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందనీ, సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతరను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్టు మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం జాతరం కోసం ఎన్నడూ లేని విధంగా ఈ దఫా రూ.150 కోట్లు ఖర్చు చేయనున్నట్టు వెల్లడించారు. వచ్చే ఏడాది జనవరి 22 నుంచి 31 వరకు మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతుందని తెలిపారు.

జాతర కోసం శాశ్వత పనులు చేపడుతున్నామనీ, జంపన్న వాగు నుంచి మేడారం ప్రాంగణం వరకు డబుల్ రోడ్లు, డివైడర్లు, 29 ఎకరాల దేవాదాయ శాఖ భూమిలో స్మృతివనం అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామనీ, భద్రత కోసం 12 వేల మంది పోలీస్ సిబ్బందిని నియమించనున్నట్లు తెలిపారు. "13వ శతాబ్దపు ఈ చారిత్రక జాతరను భవిష్యత్ తరాలకు అందించే విధంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తాం" అని మంత్రి చెప్పారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. సమ్మక్క %-% సారలమ్మ గత జాతరకు రూ. 105 కోట్లు కేటాయిస్తే%ౌ% ఈసారి రూ.150 కోట్లు కేటాయించినట్టు గుర్తు చేశారు. ఆదివాసీ పూజారులు కోరిన విధంగా జాతర పనులు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. గత ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖను పట్టించుకోలేదనీ.. అయితే ప్రజా ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందని తెలిపారు.

పనుల జాతర 2025 పోస్టర్ విడుదల

పంచాయతీరాజ్ శాఖ తరపున 'పనుల జాతర 2025 పోస్టర్' ను మంత్రులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, "శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా లక్షా 15 వేల పనులు రూ.2,198 కోట్ల వ్యయంతో ప్రారంభం కానున్నాయి. వీటిలో ప్రభుత్వ పాఠశాలలలో మరుగుదొడ్లు, మేకల, గొర్రెల షెడ్లు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి పనులు ఉన్నాయి. ప్రజలకు ఉపాధి కల్పించడమే కాకుండా గ్రామాల రూపురేఖలు మార్చడంలో ఈ పనుల జాతర కీలక పాత్ర పోషిస్తుంది" అని చెప్పారు. పనుల జాతరలో ప్రతి ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు తప్పనిసరిగా పాల్గొనాలని తాను వ్యక్తిగతంగా లేఖలు పంపినట్టు తెలిపారు. ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ప్రజలతో కలిసి పనిచేయాలని కోరారు. మంత్రి కొండా సురేఖతో ఎలాంటి విభేదాలు లేవనీ మీడియా ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. "సమ్మక్క-సారలమ్మ వలె అక్కాచెల్లెళ్లలా మేము కలిసే ఉన్నామన్నారు. రాజకీయాల్లో మహిళలు ఎదగడానికి సమాజం సహకరించాలి. ఆడబిడ్డలు ఇంట్లో, సమాజంలో సంతోషంగా ఉంటే సమాజం బాగుంటుంది" అని తెలిపారు.

కేటీఆర్‌ది డర్టీ మైండ్..

కాంగ్రెస్ ది థర్డ్ క్లాస్ ప్రభుత్వం అని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి సీతక్క మండి పడ్డారు."థర్డ్ క్లాస్ అంటే ఏంటో కేటీఆర్ చెప్పాలని నిలదీశారు. కేటీఆర్ అహంకారంతో, మాట్లాడుతున్నారనీ, ఆయనది డర్టీ మైండ్ అని విమర్శించారు. కుటుంబ సభ్యుల ఫోన్లు ట్యాప్ చేయించడం కేటీఆర్ డర్టీ మైండ్ కు నిదర్శనం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంట్లో కేసులు, వ్యక్తిగత సమస్యలతో

విసిగిపోయి కేటీఆర్ ఫ్రస్టేషన్‌కు లోనవుతున్నారని ఎద్దేవా చేశారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో యూరియా ఇచ్చిన వారికి మద్దతు ఇస్తానని కేటీఆర్ చెబుతున్నారంటే.. యూరియా ఇచ్చేది కేంద్ర ప్రభుత్వం అని ఆయనకు తెలియదా? బీజేపీ, బీఆర్ఎస్ కలిసిపోయి రాష్ట్రంలో యూరియా కొరతను సష్టించాయని ఆరోపించారు.

## కేటీఆర్‌ది 'థర్డ్ క్లాస్' భాష



కరీంనగర్ : అమృత్ తెలంగాణ: యూరియా కొరతపై ప్రతిపక్షాల విమర్శలకు రవాణ, బీసీ సంక్షేమశాఖ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. కేటీఆర్ మాటతీరు 'థర్డ్ క్లాస్'గా మారిందని విమర్శించారు. యూరియా సరఫరా కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని, ఈ విషయం పదేండ్లు మంత్రిగా పనిచేసిన కేటీఆర్‌కు తెలియదా? అని ప్రశ్నించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమా వేశంలో మంత్రి మాట్లాడారు. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేసిందని, ఆయన తెలంగాణ బిడ్డ అని చెప్పారు. ఈ విషయంలో బీజేపీతో కలిపి వెళ్తారా, లేదా తెలంగాణ బిడ్డకు మద్దతిస్తారా అనేది బీఆర్ఎస్ నేతల విజ్ఞతకే వదిలేస్తున్నామ న్నారు. ప్రజా పాలనలో అమలు చేస్తున్న పథకాలను చూసి ఓర్వలేకే బీజేపీ, బీఆర్ఎస్ తమ ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నా యని ఆరోపించారు. ఎరువుల కొరత సృష్టించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, ఇది రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోని అంశం కాదని, రైతులు గమనించాలని కోరారు. ఎరువుల సరఫరా బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని, దీనిపై తమ ప్రభుత్వం ఇప్పటికే కేంద్రాన్ని కలిసిందని స్పష్టం చేశారు. కరీంనగర్ ఎంపీ బండి సంజరు ఈ సమస్యపై చొరవ చూపాలని డిమాండ్ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం వివక్షతో వ్యవహరిస్తోందని, బీజేపీకి అనుబంధంగా పనిచేస్తోందని ప్రజలు భావిస్తున్నారన్నారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరానికి రెండు టీఎంసీల నీరు తీసుకురాలేకపోయిందని విమర్శించారు. యూనివర్సిటీలను నిర్వీర్యం చేసిందన్నారు. తాము ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు.

## సమాధానాల్లేవ్!




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: పార్లమెంటులో ప్రతిపక్షాల ప్రశ్నలకు మోడీ ప్రభుత్వం సమాధానాలు చెప్పలేక తటపటాయించింది. జులై 21న వాడీవేడిగా ప్రారంభమైన లోక్‌సభ, రాజ్యసభ సమావేశాలు ప్రతిపక్షాల ప్రశ్నలు, ఆందోళనలు, నిరసనలతో హోరెత్తాయి. పార్లమెంటు వేదికగా కేంద్రంలోని మోడీ సర్కార్‌పై ప్రతిపక్షాలు రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య యుద్ధాన్నే ప్రకటించాయి. ఆపరేషన్ సిందూర్ వల్ల భారతదేశానికి జరిగిన నష్టం ఎంతని ప్రశ్నిస్తే, ప్రధాని మోడీ సమాధానం ఇవ్వలేకపోయారు. లోక్‌సభలో దేశభక్తికి సంబంధించి సుదీర్ఘ ఉపన్యాసం దంచికొట్టారే తప్ప, సిందూర్‌పై ప్రతిపక్షాలు లేవనెత్తిన ఏ ఒక్క ప్రశ్నకూ ఆయన సమాధానం చెప్పలేదు. పాకిస్తాన్‌తో భారత్ యుద్ధాన్ని ఆపానంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపైనా పార్లమెంట్ అట్టుడికింది.

దీనిపై ప్రతిపక్షాలు తీవ్రంగా స్పందించాయి. అయినా ప్రధాని మోడీ సమాధానం చెప్పకుండా మౌనందాల్చారు. బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం అమలు చేస్తున్న 'సర్'ని నిలుపుదల చేయాలని ప్రతిపక్షాలు ముక్తకంఠంతో డిమాండ్ చేశాయి. దాన్నీ ప్రధాని మోడీ పట్టించుకోలేదు. మహారాష్ట్రలో బీజేపీ సర్కార్ విజయానికి 'ఓట్ చోరీ'నే కారణమని లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేత రాహుల్‌గాంధీ ఆధారాలతో సహా నిరూపించేందుకు ప్రయత్నిస్తే, మోడీ సర్కార్ దాన్ని అడ్డుకొనేందుకు శాయశక్తులా ప్రయత్నించింది.

2023 డిసెంబర్ 21 పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ప్రతిపక్షాలకు చెందిన 146 మంది సభ్యుల్ని లోక్‌సభ, రాజ్యసభ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. దీనితో అప్పట్లో దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో ప్రస్తుత సమావేశాల్లో అధికారపక్షం ప్రతిపక్షం పట్ల ఆచితూచి వ్యవహరించింది. ఒకవైపు సభలో నిరసనలు, ఆందోళనలు కొనసాగుతున్నా, లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ చైర్మెన్ సభను కొనసాగించి, ప్రభుత్వ బిల్లులు పాస్ అయ్యేలా సహకరించారు. ప్రస్తుత సమావేశాల్లోనే 'ఓట్‌చోరీ'పై 'ఇండియా' బ్లాక్ సభ్యులు పార్లమెంటు నుంచి కేంద్ర ఎన్నికల సంఘం కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి, ఆధారాలు సమర్పించేందుకు ప్రయత్నించారు. దీన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభంలోనే అడ్డుకుంది. 'ఇండియా' బ్లాక్ సభ్యులు బారికేడ్లు దాటుకొని ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించడంతో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. పలువురు మహిళా ఎంపీలు సొమ్మసిల్లి పడిపోయారు.

రాహూళ్, ప్రియాంక, మల్లికార్జున ఖర్గే, జాన్ బ్రిట్టాస్ సహా ఎంపీలు అందర్నీ బలవంతంగా అరెస్టులు చేసి, పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా తీర్మానాలను లోక్‌సభ, రాజ్యసభల్లో తిరస్కరించారు. కొన్ని బిల్లుల్ని ప్రతిపక్షాలు సభలో లేని సమయంలో కేంద్రం ఆమోదించుకుంది. 30 రోజులకు మించి జైలులో ఉంటే ప్రధాని, ముఖ్యమంత్రి, మంత్రులు తమ పదవులను కోల్పోయేలా కేంద్రం రూపొందించిన బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా ఆక్షేపించాయి. చివరకు ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి పంపారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నప్పుడే ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజు ఎర్రకోటపై ప్రధాని నరేంద్రమోడీ జాతీయజెండా ఎగురవేసి, ఆర్ఎస్ఎస్‌కు సెల్యూట్ అని ప్రశంసించడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. దీనిపై చట్టసభలో చర్చకు పట్టుబట్టాయి. యథాప్రకారం కేంద్రం ఆ అంశాన్ని, సమాధానాన్ని కేంద్ర ప్రభుత్వం దాటవేసింది. ఆగస్టు 21న ముగిసిన పార్లమెంటు సమావేశాల్లో ఎలాంటి ప్రజాసమస్యలు, అంతర్జాతీయ అంశాలపై చర్చలు, నిర్ణయాలు జరగలేదు. కేవలం ప్రభుత్వం తనకు అవసరమైన బిల్లుల్ని మూజువాణి ఓటుతో ఆమోదిం చేసుకుని, సమావేశాల్ని 'మమ' అనిపించింది.

## ఇసుక రీచ్ రద్దు చేయండి ఏంఎల్ఏ: కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఆగస్టు 21మెట్‌పల్లి మండలం ఆత్మకూరు గ్రామంలో ఇసుక రీచ్‌ను రద్దు చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌ను కోరారు. ఈ మేరకు ఆయన లేఖను జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతకు అందించారు. మెట్‌పల్లి మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, ఆత్మకూర్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజా విచారణ, పర్యావరణ అనుమతి లేకుండా జరుగుతున్న ఇసుక రవాణా సమస్యను అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ఏకగ్రీవంగా ఇసుక రవాణాకు వ్యతిరేకంగా ఉన్నారని తెలిపారు.

## అడ్వకేట్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా న్యాయవాదులకు హెల్త్ కార్డులు,




మెట్ పల్లి బార్ అసోసియేషన్ సభ్యులు

మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఆగస్టు 21 అడ్వకేట్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా న్యాయవాదులకు జారిచేయబడ్డ హెల్త్ కార్డులతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి అని మెట్టుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి అన్నారు. ఆయన మెట్ పల్లి బార్ అసోసియేషన్ సభ్యులకు 2025-26 సంవత్సరానికి సంబందించిన హెల్త్ కార్డుల్ని పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హెల్త్ కార్డులతో రెండు లక్షల వరకు మెడి క్లెయిమ్ చేసుకోవచ్చని, 10 లక్షల వరకు యాక్సిడెంట్ కవరేజి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ గజేల్లి రామ్ దాస్, ట్రెజరర్ పడిగేలా శ్రీనివాస్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హాఫీజ్, న్యాయవాదులు గంధ్ర ప్రవీణ్ రావు, ఏలేటి రామ్ రెడ్డి, బోద లక్ష్మణ్, పుప్పాల రామ్ భూపాల్, దయ్యా రాజారాం, కట్టా నర్సాగౌడ్, యండి రజాక్, పసునూరి సుదర్శన్, రాంపల్లి జగన్, మ్యాన నరహరి, యండి నయీమ్, గుమ్మడి రాజేశ్వర్, బత్తుల నవీన్, కోలా అశోక్ గౌడ్, మోరపు చిరంజీవి, చింతకుంట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఫిషరీష్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ను కలిసిన గంగపుత్ర సంఘ సభ్యులు,



ఫిషరీస్ చైర్మన్ కలిసిన గంగపుత్ర సంఘ సభ్యులు

మెట్టుపల్లి అమృత్ తెలంగాణ ఆగస్టు 21 హైదరాబాద్ ఫిషరీష్ కమిషనర్ ఆఫీస్ లో తెలంగాణ ఫిషరీష్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ను మెట్ పల్లి సహకార సంఘం అధ్యక్షులు పర్రె శంకర్, సెక్రెటరీ ఆర్మూర్ గంగన్న కలిసి, తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.వీరితోపాటు, డైరెక్టర్లు పారిపెల్లి కిషన్, ఆర్మూర్ రంజిత్, మరియు గంగపుత్ర సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగి ఆర్ఐ రమేష్ కు సన్మానం



ఆర్ఐ రమేష్ ను సన్మానిస్తున్న మాజీ ఎంపీపీ నేరేళ్ల దేవేందర్


ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 21 మండల తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ గా పనిచేస్తున్న రమేష్ కు ఉత్తమ ఉద్యోగ అవార్డు ను ఈనెల 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. గురువారం రోజున ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ కార్యాలయంలో మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ రమేష్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయనతోపాటు తహసిల్దార్ వరప్రసాద్, మాజీ జెడ్పిటిసి కొక్కు పురుషోత్తం, రామ్ రెడ్డి తదితరులు ఉన్నారు,

## బస్ సౌకర్యం కల్పించండి డిపో మేనేజర్ కు వినతి పత్రం



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 21మండలం పరిధిలోని కోమటి కొండాపూర్ గ్రామానికి మెట్టుపల్లి వెళ్లడానికి వర్షకొండ, డబ్బ నుండి బస్సు సౌకర్యం ఉన్నది కానీ, ఇబ్రహీంపట్నం మండలానికి వెళ్లడానికి బస్సు సౌకర్యం లేదని,వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ ను ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ ఆఫీసులకు, బ్యాంకులకు, వెళ్లడానికి సరైన సౌకర్యం లేక చాలా ఇబ్బందులు అవుతున్నాయని, కోమటి కొండాపూర్ గ్రామానికి ఇబ్రహీంపట్నం మీదుగా బస్సు సౌకర్యం కోసం మెట్పల్లి డిపో మేనేజర్ కు కోమటి కొండాపూర్ యోగేశ్వర గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు బక్కూరి రాధిక మరియు కార్యదర్శి ఎడ్ల లక్ష్మి కోశాధికారి బన్న ప్రియాంక రెడ్డవెన లావణ్య మరియు 50 మంది సంఘ సభ్యులు డిపో మేనేజర్ కు వినతి పత్రం ఇచ్చారు .కాంగ్రెస్ నాయకులు దూదిగామ గంగాధర్, రెడ్డవేని రాజు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో సమస్యలు వద్దు. డిఈఈ: ప్రసాద్



డిఈఈ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి గురుడు శ్రీకాంత్

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 21 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఇందిరమ్మ ఇళ్ల జిల్లా గృహ నిర్మాణ సంస్థ డిఈఈ ప్రసాద్ సూచించారు. గురువారం ఇబ్రహింపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ మహమ్మద్ సలీంతో కలిసి గ్రామ పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. సాంకేతిక సమస్యలు లేకుండా పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని, ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గుడురు శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## బర్తీపూర్ గ్రామానికి కర్బల్ ట్రస్టు పూర్తి సహకారం. అధ్యక్షుడు: సొంతి మోహన్ యోగి



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 21 మండలంలోని బర్దిపూర్ గ్రామానికి కర్బల్ ట్రస్టు పూర్తి సహకారం అందిస్తుందని ట్రస్టు అధ్యక్షుడు సొంతి మోహన్ యోగి తెలిపారు. గురువారం బర్దిపూర్ గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, యువకులు మెహన్ యోగిని సత్కరించి, ఆయన సేవలను కొనియాడారు. గ్రామ అభివృద్ధికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని, బర్దిపూర్ ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని మోహన్ యోగి హామీ ఇచ్చారు. గ్రామ యువత సహకారంతో అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

## పైలెట్ ప్రాజెక్టు ప్రజావాణి





నేరడిగొండ మండలంలో పైలెట్ ప్రాజెక్టు ప్రజావాణిలో మాట్లాడుతున్న జెడ్పిసిఓ జితేందర్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార కేంద్రం బహిరంగ విచారణ వేధిక బజార్ హత్నూరు లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో గురువారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని ఆన్ లైన్ నమోదును పరిశీలించి, దరఖాస్తుదారుల తో చర్చిస్తున్న దృశ్యం

# అజాగ్రత్త వహిస్తే అంతే సంగతి

**భారీ విగ్రహాల తరలింపులో విద్యుత్ వైర్లను తాకవద్దు**

**వినాయక మండపాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి: ఏడిఈ :మనోహర్.**



మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఆగస్టు 21 మెట్ పల్లి,కోరుట్ల నుండి భారీ వినాయక విగ్రహాల తరలింపులో విద్యుత్ హెచ్టీ లైన్ తాకకుండా అప్రమత్తంగా ఉండాలని మెటుపల్లి ఏడీఈ మనోహర్ నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. రాబోయే వినాయక చవితి సందర్భంగా పలు చోట్ల మండపాలు ఏర్పాటు చేసి నిర్వాహకులు వినాయక విగ్రహాలు ఖరీదు చేసి గమ్య స్థానాలకు తరలించే ప్రక్రియలో ప్రస్తుతం నిమగ్నమై ఉన్నారు. ముఖ్యంగా 20 అడుగుల పైగా ఎత్తున్న విగ్రహాల రవాణా కష్టంగా మారింది. విద్యుత్ లైన్ల క్రాసింగ్ ఉన్నచోట వైర్లను తప్పించడానికి వెదురు బొంగులతో ప్రయత్నం చేయడం వల్ల కొన్నిసార్లు షాక్ కు గురై మరణించిన సందర్భాలు ఉన్నాయి. ఒకవేళ అలాంటి సందర్భాల్లో వైర్ల జోలికి వెళ్లకుండా, విద్యుత్ శాఖ స్థానిక సిబ్బందికి సమాచారం అందిస్తే వాహనం దాటే వరకు ఆ ప్రాంత సరఫరా నిలిపి వేసి సహకరిస్తారు. గతంలో మే 15 న కోరుట్ల లో ఇద్దరు, ఆగస్టు 17 న రామంతాపూర్ లో 6గురు, ఆగస్టు 18 న కామారెడ్డి లో ఒకరు మృత్యుబారిన పడిన విషయం పరిగణన లోకి తీసుకొని జాగ్రత్తలు వహించాలి. అందుకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సహకరించడానికి అందుబాటులో ఉన్నారు.

విద్యుత్ లైన్ల పై యువకులకు అవగాహన అవసరం

ముఖ్యముగా విద్యుత్ నెట్వర్క్ మూడు రకాల లైన్లతో కూడుకొని ఉంటుంది. 33కేవీ, 11కేవీ మరియు ఎల్టీ లైన్లు. వాటి ఓల్టేజీని బట్టి ప్రమాద తీవ్రత ఆధారపడి ఉంటుంది. అన్నీ ఒకే రకమైన లైన్లు అని భావించి కర్రలతో ఎత్తే ప్రయత్నిస్తే 33కేవీ, 11కేవీ లైన్లలో మాత్రం తీవ్రమైన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా విగ్రహాల రవాణా చేస్తే అకారణంగా మరణాలు సంభవించి వారి కుటుంబాల్లో తల్లిదండ్రులకు తీరని దుఃఖం మిగులుతుంది.

## శాంతియుత వాతావరణం లో గణేశ్ ఉత్సవాలు మిలాద్-ఉన్-నబీ వేడుకలుఘనంగా జరుపుకోవాలి :

**అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నెంబర్లు 8712481799 విద్యుత్ శాఖ 9491103108 వైద్య శాఖ కాల్ చేయాలి**

**గణేష్ మండపాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి**

**సమావేశంలో పలు కీలక సూచనలు, సలహాలు ఇచ్చారు. ముఖ్యంగా:**

**మండపాల అనుమతుల పై స్పష్టమైన మార్గదర్శకాలు**

**శుభ్రత, విద్యుత్ సరఫరా, తాగునీటి సదుపాయాల ఏర్పాట్లు**

**ట్రాఫిక్ నియంత్రణ, ర్యాలీలకు అనుమతులు**

**డిజిప్లే లిమిటేషన్లు శబ్ద పరిమితులు**

**నిమజ్జన ఘట్టంలో భద్రతా చర్యలు**

**అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా గట్టి బందోబస్తు :**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**వినాయక చవితి ఉత్సవాలపై సమన్వయ కమిటీ సమావేశం**






**అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్** ఈ నెల 27వ తేదీన వినాయక చవితి పండుగ సందర్భంగా ఉత్సవాలను శాంతియుతంగా, భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించేందుకు గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వినాయక చవితి ఉత్సవ శాంతియుత సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ,, జిల్లా పోలీస్ అధికారి (ఎస్పీ) అఖిల్ మహాజన్ అధ్యక్షతన హిందూ సమాజ ఉత్సవ సమితి సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు శాంతియుతంగా, సామరస్యంతో ఉత్సవాలను నిర్వహించాలనీ, అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సమన్వయం తో పనిచేసి ప్రశాంత వాతావరణంలో వినాయక చతుర్థి, మిలాద్-ఉన్-నబీ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు

ఈ ఉత్సవాలను పురస్కరించుకొని చేపట్టాల్సిన చర్యలు, అందుబాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి హిందూ సమాజ సమితి ఉత్సవ కమిటీ గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, మండపాల నిర్వాహకులు పలు ప్రతిపాదనలు చేస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. శాంతియుత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు జరిగేలా తోడ్పాటును అందిస్తామని అన్నారు.


ఈ సందర్భంగా , ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని, రోడ్ల మరమ్మతులు, శోభాయాత్రకు అడ్డంకిగా ఉండే చెట్ల కొమ్మలను తొలగించడం , విద్యుత్ తీగలు, కేబుల్స్ సవరణ వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో గత 50 సంవత్సరాల నుండి శాంతియుత వాతావరణంలో ఈ వేడుకలు జరుగుతాయని, ఈసారి కూడా అదే స్ఫూర్తిని ప్రదర్శిస్తూ గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు. గతేడాది తరహాలోనే ఈసారి కూడా వినాయక నిమజ్జనం, మిలాద్-ఉన్-నబీ వేడుక వెంటవెంటనే వస్తున్నాయి అని భద్రతాపరమైన చర్యలకు జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరు కూడా విద్యుదాఘాతం బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మండపాల వివరాలను తెలియజేయాలని, టీమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వినాయక మండపాలు ప్రతిష్టించాలని సూచించారు. మండపాల వద్ద డీ.జే సౌండ్లను నిషేదించడం జరిగిందని , మండపాల వద్ద భక్తి పాటలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా నిర్వాహకులు కృషి చేయాలన్నారు.

అదేవిధంగా మండపాల వద్ద రాత్రి సమయంలోనూ నిర్వాహకులు తప్పనిసరిగా బస చేయాలని సూచించారు.

వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రక్రియను ఆద్యంతం అధికారులు పర్యవేక్షణ జరపాలని, గజ ఈతగాళ్ల ను అందుబాటులో ఉంచుతూ క్రేన్, లైటింగ్ వ్యవస్థ, అత్యవసర వైద్యం, అంబులెన్స్, తాగునీరు, బారికేడ్స్ , ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, టాయిలెట్స్, పారిశుధ్యం వంటి చర్యలు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో శోభాయాత్రలో పాల్గొనే వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, నిమజ్జన యాత్ర కొనసాగే ప్రాంతాలలో రోడ్లకు ఇరువైపులా కిందికి వేలాడే కరెంటు తీగలు, వంగి ఉన్న చెట్ల కొమ్మలు వంటివి ఏవైనా అడ్డంకులు ఉంటే వాటిని తొలగించాలని, ప్యాచ్ వర్క్ చేపట్టి రోడ్లపై ఏర్పడిన గుంతలను మూసివేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువులు, పరీవాహక ప్రాంతాల వద్ద సరిపడా సంఖ్యలో క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు సందర్భంగా మద్యం విక్రయాలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మకూడదని, ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఎస్పీ సూచించారు. సమస్యాత్మక ప్రాంతాల వద్ద సి.సి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. మండపాల్లో సానిటేషన్ జరగాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని, మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని తెలిపారు . గణేష్ మండపాల వద్ద సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. సామాజిక మాధ్యమాలలో చేసే పోస్టింగ్ ల పై ప్రత్యేక నిఘా ఉంచుతామని, ప్రశాంతతకు భంగం కలిగిస్తూ అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించే వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎస్పీ స్పష్టం చేశారు. గణేష్ వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అందరి సమన్వయం తో విజయవంతం చేయాలని , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, డీఎస్పీ జీవన్ రెడ్డి, సబ్ కలెక్టర్ యువరాజ్, , ట్రైనీ కలెక్టర్ సలోని, rdo స్రవంతి, జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ఫాల్ లో గల్లంతై వైమానిక జవాన్ మృతి


### తరోడా గ్రామం లో విషాద ఛాయలు
### కేంద్ర మంత్రి బండి సంజయ్ కి ఫోన్ చేసిన ఎమ్మెల్యే పటేల్



కేంద్రమంత్రికి సమాచారం అందిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా ముధోల్ ఆగస్టు 21 అమృత్ తెలంగాణ ముధోల్ మండలంలోని తరోడ గ్రామానికి చెందిన,లక్ష్మీ ఈశ్వర్ ప్రసాద్ అనే వైమానిక జవాన్ ఆగ్రా లోని దమ్మోహ వాటర్ ఫాల్ కు స్థానిక సహెూద్యోగులతో వెళ్లారు. అక్కడే ప్రమాదవశాత్తుపడి మృతి చెందాడు. స్థానిక పోలీసులు వాటర్ ఫాల్ లో గాలించగా మృతదేహం బయటపడింది. ఈ విషయం తెలియడంతో తరోడా గ్రామంలో విషాద ఛాయలు అలుము కున్నాయి. దేశం కోసం వైమానిక దళంలో పనిచేసి ఇలా ప్రమాదవశాత్తు చనిపోవడం తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చింది. మృతదేహాన్ని రప్పించడానికి గ్రామస్తులు, తరోడా మాజీ సర్పంచ్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ను కలవడంతో ఆయన కేంద్ర మంత్రి బండి సంజయ్ తో మాట్లాడారు. ఏర్పాట్లు చేయాల్సిందిగా కోరారు. కేంద్రమంత్రి స్పందించి సత్వర ఏర్పాటు చర్యలు ప్రారంభించారు.

## రాష్ట్రంలో ఫసల్ బీమా పథకం అమలయితే తప్ప ఆపత్కాలంలో రైతులకు భరోసా ఉండాలంటే పంటల భీమ రావాల్సిందేనని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ రాష్ట్రంలో ఫసల్ బీమా పథకం అమలయితే తప్ప ఆపత్కాలంలో రైతులకు భరోసా ఉండాలంటే పంటల భీమ రావాల్సిందేనని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు జైనథ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైనద్, బేల, సాత్నాల మండలాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్లల పెళ్లిళ్లు చేసిన కుటుంబానికి ఆర్థిక భారం నుండి కాస్త ఉపశమనం కలిగించేందుకు ఒక లక్ష నగదు ఎంతో కొంత దోహదపడుతోందని అన్నారు. ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి త్వరితగతిన చెక్కులు అందేలా అధికారులు సహకరించాలని కోరారు. పేదవారు ఆడపిల్లల పెళ్లిల్లు చేసేందుకు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించడం జరుగుతుందన్నారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.

## రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తెలిపారు.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ గురువారం నిర్మల్ రూరల్ మండలం చిట్యాలలోని అభయ కృషి ఎరువులు, విత్తనాల దుకాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎరువుల కొరత లేదని, యూరియా, డీఏపీ సహా అవసరమైన ఎరువులు సరిపడా స్టాక్‌లో ఉన్నాయని వెల్లడించారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు మాత్రమే ఎరువులను వినియోగించాలని సూచించారు. ప్రతి షాపులో ఎరువుల రేటు చార్ట్ తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. ఎరువుల సరఫరాలో ఎటువంటి అవకతవకలు చోటుచేసుకోకుండా పర్యవేక్షణ నిరంతరం కొనసాగించాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## జిల్లాలో గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన ఆది కర్మయోగి అభియాన్ కింద ప్రత్యేక చర్యలు అమలు చేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ వెల్లడించారు.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో ఆది కర్మయోగి అభియాన్ పథకం అమలుపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజన జనాభాకు విద్య, వైద్యం, మౌలిక ఆర్థిక సదుపాయాలు అందించడంతో పాటు, గ్రామ స్థాయిలో పాలనను బలోపేతం చేయడం అభియాన్ ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా గిరిజనులు వెనుకబడి ఉన్న పరిస్థితుల్లో వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ప్రతీ ప్రభుత్వ పథకం ప్రతి అర్హుడి వరకు చేరేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాల ద్వారా చైతన్యం తీసుకురావాలన్నారు. 18 లైన్ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఇప్పటికే నిర్మల్ జిల్లాకు చెందిన 7 మంది మాస్టర్ ట్రైనర్లు హైదరాబాద్‌లో ప్రత్యేక శిక్షణ పొందినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా విద్యాధికారి పి.రామారావ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా మత్స్యశాఖ అధికారి జి. రాజ నర్సయ్య, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, పశుసంవర్ధక శాఖ అధికారి రాజేశ్వర్, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి సందీప్, వైద్య శాఖ అధికారులు సౌమ్య, లీడ్ బ్యాంకు మేనేజర్ రాంగోపాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ పట్టణంలో గణేష్ విగ్రహ ప్రతిష్టాపన, నిమజ్జన ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేలా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి గురువారం ఏఎస్పీ రాజేష్ మీనాతో కలిసి ఆయన పట్టణంలోని బుధవారపేట్ నం.01 గణేష్ మండపం నుండి ఓల్డ్ బస్టాండ్, బాగులవాడ చౌక్ (ఎంఎల్ఏ క్యాంపు ఆఫీస్), గుల్జార్ మార్కెట్, గాంధీ చౌక్ మార్గంగా బంగల్‌పేట్ చెరువు నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాల సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రదేశంలో శానిటేషన్, లైటింగ్, త్రాగునీటి సౌకర్యాలు, భద్రతా చర్యలు పటిష్టంగా చేపట్టాలని సూచించారు. పోలీసు, మున్సిపల్, విద్యుత్, ఆరోగ్య విభాగాలు సమన్వయంతో ప్రత్యేక బృందాలను నియమించాలన్నారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉంటాయని, ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించి, సహకరించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకల్యాణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్ రాజు, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, మున్సిపల్ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో ఘోర రోడ్డు ప్రమాదం



బాన్సువాడ నసురుల్లాబాద్ : అమృత్ తెలంగాణ: ఆర్టీసీ బస్సు టీ.వీ.ఎస్. ఎక్సెల్ ఢీ కొనడంతో ఇద్దరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. బాన్స్వాడ మండలం బోర్లం క్యాంపు శివారు ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సు కొట్టిన సంఘటనలో గాంధారి మండలం సోమ్ల నాయక్ తండా కు చెందిన రమావత్ గోవింద్ అక్కడికి అక్కడే మృతి చెందగా రమావత్ రాములుకు మెరుగైన చికిత్స నిమిత్తం నిజామబాద్ ఆస్పత్రికి తరలించారు. రాములు పరిస్థితి విషమంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. బాన్సువాడ శివారు ప్రాంతంలో బాన్సువాడ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్నారని భయపడి దారి మళ్లించడంతో ఎదురుగా బాన్సువాడ నుండి కామారెడ్డి వెళ్లే బస్సును ఢీ కొనడంతో సంఘటన జరిగిందని, ఈ సంఘటనకు పోలీసులే కారణమని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆగ్రహ ఆవేశాలతో మృత దేహాన్ని పోలీస్ స్టేషన్ ముందు ఉంచి ధర్నా నిర్వహించారు.

## నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి..... రూరల్ సీఐ కృష్ణ, తాసిల్దార్ శ్రీకాంత్, ఆదేశాలు



గణేష్ మండపాల నిర్వాహకులతో మాట్లాడుతున్న సీఐ కృష్ణ, తాసిల్దార్ శ్రీకాంత్,



హాజరైన గణేష్ మండపాల నిర్వహకులు హాజరైన అన్ని మతాల శాంతి కమిటీ సభ్యులు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఆగస్టు 21 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గురువారం గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సిఐ కృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని పోలీస్ స్టేషన్లో లో గురువారం గణేష్ మండపాల నిర్వహకులతో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. గణేష్ నిమజ్జనంలో అధిక శబ్దంతో కూడిన డీజెలకు అనుమతి లేదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీకాంత్, ఎంపీడీవో పుష్పలత, ఎస్సై గణేష్, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, మత పెద్దలు సిబ్బంది ఉన్నారు.

## బీరప్ప దేవాలయం టెండర్ కాపిని కురుమ సంఘ నాయకులు అందజేసిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి......



గొల్లమాడ కురుమ సంఘం నాయకులకు బీరప్ప టెంపుల్ పసిడిన్ కాపీ అందజేస్తున్న



గొల్లమడ కురుమ సంఘం నాయకులకు ప్రొసిడింగ్ కాపీ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే పెట్రోల్ రెడ్డి

నిర్మల్ జిల్లా గొల్లమడ ఆగస్టు 21 అమృత్ తెలంగాణ గొల్ల మాడలో కురుమే సంగం సోదరులకు ప్రొసీడింగ్ కాపీ అందజేయడం జరిగింది. అలాగే పెద్ద హనుమాన్ దేవాలయం యొక్క కమిటీ సభ్యులు కూడా కలిసి ఆలయ నిర్మాణం కోసం నిధులు తొందరగా మంజూరు అయేలా చూడాలని కోరటం జరిగింది. మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, మాట్లాడుతూ శ్రీ పెద్ద హనుమాన్ దేవాలయం యొక్క మ్యాప్ ప్రక్రియ పూర్తయిందని ఇస్టిమెట్ పనులు కూడా జరుగుతున్నవని తెలిపారు.లి టెండర్ ప్రాసెస్ కోసం పంపించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి దేవాదాయ శాఖ మంత్రి, కొండా సురేఖ కు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు కు మాజీ ఎమ్మెల్యే జీ విట్టల్ రెడ్డి,కిలి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాపేన్ రాజేశ్వర్, , తిరుపతి, లక్ష్మణ్, కురుమసంఘం అధ్యక్షులు దేవన్న, లస్మయ్య,శ్రీనివాస్,గంగారాం, పోతన్న, గంగయ్య, చిన్నాన్న, సతీష్,మహేష్, గంగాధర్, సందీప్ మరియు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల జాతర -2025

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టము గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న నిరుపేద కూలి కుటుంబాల జీవనోపాధులను ఒక ఆర్థక సంవత్సరములో 100 రోజుల కనీస కూలి పని కల్పించడానికి ఉద్దేశించబడిన ఈ కార్యక్రమాన్ని శుక్రవారం అట్టహాసంగా ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టనున్నారనీ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆన్నారు. ఈ నెల ఆగస్టు 22 శుక్రవారం ప్రతి గ్రామ పంచాయతీ లో "పనుల జాతర 2025"లి కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలనీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టము ద్వారా పనుల జాతర -2025" లో బాగంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి మరింత అంకిత భావంతో ప్రజలను భాగస్వామ్యం చేయడానికి గ్రామీణ ప్రాంతాలలో ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టారు. ఆదిలాబాదు జిల్లాలోని (20) మండలాల పరిధిలోని అన్ని (473) గ్రామాలలో "ఆయా నియోజక వర్గాల్లోని, ప్రజా ప్రతినిధులు, ఆధికారులు హాజరువుతారని సుమారు 62,27,74,000 రూపాయల నిధులతో (3034) పనులకు భూమి పూజ , ప్రారంభోత్సవాలు చేయనున్నారనీ , అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆన్నారు.



# పొలాల పండుగ శుభాకాంక్షలు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలో ఈ నెల 23 న "పొలాల పండుగ" ను పురష్కరించుకుని ఆన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని మధ్యాహ్నం నుండి సంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు హాజరవుతారని, స్టేట్ టీమ్ NGO Aadhyakala (ఆద్యకళా)అధ్యక్షులు జయదీర్ తిరుమలరావు జిల్లా యంత్రాంగం ఆద్వర్యంలో కార్యక్రమాలు సాంస్కృతిక ప్రదర్శనలు, హస్తకళల ప్రదర్శనలు, తినుబండారాల స్టాళ్లు, జానపద నృత్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో పొలాల పండుగ సంస్కృతి సంప్రదాయాలతో ఈ పండుగ ను ఘనంగా నిర్వహించుకుంటారని, "పొలాల పండుగ మన సంస్కృతిని, వ్యవసాయాన్నీ ప్రతిబింబించే ప్రత్యేక కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందేలా అన్ని ఏర్పాటుచేస్తున్నారు

# ఏసీబీ వలలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్



లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో ఆర్మూర్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్

నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ ఆగస్టు 21 అమృత్ తెలంగాణ ఆర్మూర్ ఫిర్యాదుధారునికి సంబంధించిన వాహనాల రిజిస్ట్రేషన్, లైసెన్స్‌ల పునరుద్ధరణ, లెర్నింగ్ లైసెన్స్‌ల జారీ మొదలైన వాటి కోసం అందించే సేవలకు మరియు భవిష్యత్తులో కూడా ఎలాంటి అతనికి సంబంధించిన దస్తావేజులు పెండింగ్‌లో ఉంచకుండా చేయడానికి" అతని నుండి రూ.25,000/- లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు పట్టుబడిన నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మోటారు వాహన ఇన్స్పెక్టరు - గుర్రం వివేకానంద రెడ్డి మరియు అతని ప్రైవేట్ డ్రైవర్

# చెల్లెల్ని కిడ్నాప్ చేసిన అక్క.

**ప్రేమ వివాహం చేసుకున్న చెల్లెలు, ఓర్వలేక కిడ్నాప్ చేసి భార్యాభర్తలను విడదీసే ప్రయత్నం చేసిన అక్క.**
**భర్త ఫిర్యాదుతో అక్క చెల్లెలు తల్లి పై కిడ్నాప్ కేసు నమోదు.**
**సోషల్ మీడియాలో పోలీసులపై దుష్ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.**
**పోలీసు వ్యవస్థ మహిళల పట్ల గౌరవంగా వ్యవహరిస్తుంది.**
**ఆదిలాబాద్ టు టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్లో బాధితుడు ఫిర్యాదు మేరకు ఆరుగురిపై కిడ్నాప్ కేసు నమోదు.**
**బాధితురాలిని సురక్షితంగా కాపాడిన పోలీస్, ఇష్టపూర్వకంగా భర్త వద్దకు వెళ్లిన బాధితురాలు.**
**టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు**




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి

నిందితుల వివరాలు

A1) భగత్ విజయ (25) d/o గంగారం, తలమడుగు.
A2) ప్రతిన్ ముకింద కనిండే s/o ముకింద, కిన్వట్.
A3) భగత్ సునంద (48) w/o గంగారం, తలమడుగు.
A4) భగత్ ప్రగతి (20) d/o గంగారం, తలమడుగు.
A5) మైనర్ బాలుడు.
A6) షబీర్, కూలి, తాంసి. వివరాలలో

ఫిర్యాదుదారుడు అలుగుంటి శ్రీనివాస్ ఆగస్టు ఏడవ తారీఖున రాత్రి 7:30 గంటలకు తన భార్య అయినటువంటి భగత్ మనీషా ను, తన అక్క ప్రధాన నిందితురాలు విజయ, తల్లి సునంద, చెల్లెలు ప్రగతి, మరి ఒక ఇద్దరు వ్యక్తులు వచ్చి కిడ్నాప్ చేసి తీసుకువెళ్లారని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపిన రెండో పట్టణ సీఐ కె నాగరాజు బాధితురాలిని అన్వేషించి కిన్వట్ నందు గుర్తించి తనను తీసుకువచ్చి విచారించగా తనను బలవంతంగా తన కుటుంబ సభ్యులు కిడ్నాప్ చేసి వెళ్లారని చెప్పారన్నారు. తదుపరి మేజర్ అయినటువంటి భగత్ మనిషాను తన భర్త శ్రీనివాస్ కలిసి సంజయ్ నగర్ నందు ఇదివరకే నివసించడం తో, బాధితురాలు ఇష్టపూర్వకంగా భర్తతో వెళ్లిపోయినది. ఈ కారణంతో చెల్లెలికి పెళ్లి అయి అక్కకు కాలేదని అక్క ఇష్టపూర్వకంగా పెళ్లి జరగలేదని కక్ష సాధింపు చర్యలో భాగంగా భార్యాభర్తలను విడగొట్టే ప్రయత్నం చేసింది. తదుపరి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది విచారణకు సైతం సహకరించక, సోషల్ మీడియాలో పోలీసులపై దుష్ప్రచారం చేస్తూ, అసత్య ఆరోపణలను చేసిందని టూ టౌన్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు. సోషల్ మీడియా నందు పోలీసులపై దుష్ప్రచారం చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. జిల్లా పోలీసులు మహిళల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా కృషి చేస్తున్నదని, కిడ్నాప్ కేసులో ప్రధాన నిందితురాలైన వ్యక్తి మాటలను, దుష్ప్రచారం చేసినా ప్రజలు నమ్మబోరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్ఐ వి విష్ణు ప్రకాష్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణపతి ఉత్సవాల లో డీజే లు నిషేధం.

**మహారాష్ట్ర నుండి తీసుకువచ్చి డీజే లు ఉపయోగిస్తే కేసులు తప్పవు.**
**నిబంధనలు అతిక్రమించిన డీజే లు సీజ్ చేసి, యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు అని హెచ్చరిక.**
**గణపతి మండపాలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి.**
**మండపం వద్ద సౌండ్ బాక్స్ లకు, మైక్ సెట్ లకు డిఎస్పి అనుమతి తప్పనిసరి.**
**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.**

గణపతి నవరాత్రి ఉత్సవాలను ఆదిలాబాద్ జిల్లా నందు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి ఏర్పాట్లను చేస్తుందని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలియ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండడానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా డీ జే లకు అనుమతులు లేవని, డీజే లను పూర్తిగా నిషేధిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గణపతి నవరాత్రి ఉత్సవాలలో మండపాల వద్ద ఉపయోగించే సౌండ్ బాక్సులకు, మైక్ సెట్ లకు డీఎస్పీ కార్యాలయం నుండి అనుమతులను పొందాలని సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా నవరాత్రి ఉత్సవాలలో డీజేలకు అనుమతులు ఉ ండవని, మహారాష్ట్ర నుండి డీజే లను తీసుకువచ్చి అద్దెకు ఇచ్చే యజమానుల పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని, డీజే లను సీజ్ చేసి, యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా యువత నియమ నిబంధనలను అతిక్రమించకుండా నవరాత్రి ఉత్సవాలను భక్తి భావనతో శ్రద్ధగా ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క గణపతి మండపానికి పోలీసు ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ లో గణపతి ఏర్పాటు, నిమజ్జనం తేదీలు, నిమజ్జన దారి, మరియు నిర్వాహక కమిటీ సభ్యులు, వాలంటీర్లు, వాహనం, గణపతి మరియు మండపం ఎత్తు, వంటి వాటి వివరాలను నమోదు చేసి అనుమతులను పొందాలని సూచించారు. పోలీసు వారితో సత్సంబంధాలను కొనసాగిస్తూ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని




**అదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి**

అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. మహారాష్ట్ర సరిహద్దుతో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు డీజే లను అనధికారికంగా మహారాష్ట్ర నుండి తీసుకువచ్చిన వారి డీజే సీజ్ చేయబడతాయని తెలిపారు. గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు అనవసరంగా డీజీలకు డబ్బులు వృధా చేసుకోకూడదని సూచించారు. సౌండ్, మైక్ లకు పోలీసు అనుమతులు తీసుకున్న తర్వాతనే అడ్వాన్స్ రూపంలో డబ్బులు చెల్లించాలని తెలిపారు.

# కురుమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన సన్మానం

మద్నూర్ :అమృత్ తెలంగాణ: బిచ్కుంద మండలం శెట్లూర్ గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల మంజీరా వాగు ఉధృతంగా ప్రవహించడంతో అందులో చిక్కుకున్న నలుగురు గొర్రెల కాపరులు, 656 గొర్రెలను సురక్షితంగా కాపాడినందుకు ప్రత్యేకంగా కృషిచేసిన జుక్కల్ ఎమ్మెల్యే తొట్టా లక్ష్మి కాంతారావుకు మద్నూర్ మండల కేంద్రంలో కుర్మ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు గారిని కుర్మ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం జిల్లా కమిటీ నాయకులు జుక్కల్ నియోజకవర్గం నాయకులు మాట్లాడుతూ వరద నీటిలో చిక్కుకుపోయిన గొర్రెల కాపరులను గొర్రెలను సురక్షితంగా ప్రాణాలను కాపాడిన ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు కృషి మూలంగా కాపర్లకు గొర్రెలకు పునర్జన్మ అందించారని జీవితాంతం కురుమ సంఘం తరపున ఎమ్మెల్యేకు మరువలేమని తెలిపారు.



# ఫుడ్ ఫార్మేషన్ ఆర్గనైజేషన్ కింద ధూపల్లి సొసైటీ ఎంపిక..

రెంజల్ :అమృత్ తెలంగాణ: రైతులు పండించిన పంటను వారే విక్రయించుకొని ఆర్థికంగా బలోపేతం కావడానికి కేంద్ర ప్రభుత్వం ఫోర్డ్ ఫార్మేషన్ ఆర్గనైజేషన్ కింద రూ.18 లక్షల వరకు నిధులను ఇవ్వనున్నట్లు ధూపలి సొసైటీ చైర్మన్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాకు 12 సొసైటీలకు నిధులు మంజూరు కాగా, వాటిలో దూపలి సొ దీనిద్సైటీ ఎంపిక అయిందని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయానికి సంబంధించిన పదిమందికి ఉపయోగపడే విధంగా వారు వివిధ రకాల పంటలు వేసి ఆర్థికంగా బలోపేతం కావడానికి ఈ పథకం వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా మూడు లక్షల 16 వేల రూపాయలు జమ చేస్తే ప్రభుత్వం మరో మూడు లక్షల పదహారు వేల రూపాయలు వారి బ్యాంకు ఖాతాల్లో వేస్తుందని ఆయన పేర్కొన్నారు. దీని ద్వారా రైతులు పండించిన పంటను వారే విక్రయించి వచ్చిన ఆదాయం లో లాభాలను పొందే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.


# తల్లైనా తగ్గేదేలేదు.. ..



కన్నడ బ్యూటీ ప్రణీత అందం..అభినయం చూసి టాలీవుడ్ లో పెద్ద హీరోయిన్ అవుతుందని భావించారంతా. ఆ తరహాలో కొన్ని సినిమాలు చేసింది. స్టార్ హీరోలతో తెరను పంచుకోవడంతో ఆరోజు కాకపోతే తర్వాతైనా పెద్ద స్టార్ కాకుండాపోతుందా? అని ఓ సెక్షన్ ఆడియన్స్ విశ్వసించారు. కానీ అది జరగలేదు. 'బావ' సినిమాతో లాంచ్ అయిన బ్యూటీ అటుపై ఆరేడు సినిమాలు చేసి టాలీవుడ్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఎక్కడ నుంచైతే వచ్చిందో మళ్లీ అక్కడికే తిరోగమనం చెందాల్సి వచ్చింది. మధ్యలో బాలీవుడ్..కోలీవుడ్ లో కొన్ని సినిమాలు చేసింది. కానీ మాతృభాషలో దక్కిన గుర్తింపు ఇంకె భాషలో దక్కలేదు. ఈ క్రమంలో వ్యాపార వేత్త నితిన్ రాజు తో ప్రేమలో పడింది. కొన్నాళ్ల పాటు ప్రేమ అటుపై పెళ్లి సంగతి తెలిసిందే. ఇటీవలే ఓ బిడ్డకి జన్మనిచ్చింది. ఈ నేపథ్యంలో ప్రణీత సినిమా కెరీర్ ముగిసినట్లే అని అంతా భావించారు. పెళ్లైంది. ..పిల్లకి తల్లైంది ఇక కుటుంబ జీవితానికే అంకితమవుతుందని భావించారు. కానీ అమ్మడు మ్యాకప్ వేసుకోవడం లో వెనుకడుగు వేయలేదు. పెళ్లి చేసుకున్నా సినిమాల్లో కొనసాగింది. భర్తని ఒప్పించి తనకిష్టమైన రంగం వైపు రాణించాలనే కొర్కెను నెరవేర్చుకుంటుంది. మరోవైపు సోషల్ మీడియా వేదికగా సెగలు తగ్గలేదు. ఎప్పటికప్పుడు ఇన్ స్టా వేదికగా హాట్ ఫోటోలతో వెడెక్కిస్తూనే ఉంది. తల్లి అయింది కాబట్టి ఈసారైనా ఆ వేగం తగ్గుతుందని అంతా భావించారు. కానీ తగ్గేదేలే అంటూ దూసు కుపోతుందని తాజా ఫోటో చూస్తే అర్థమవుతుంది. బీచ్ లో బికినీలో దిగిన ఓ ఫోటో ఒకటిప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. బ్లాక్ కలర్ హాట్ బికినీ లో అలా వాక్ చేసుకుంటో వస్తోన్న వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# తమన్నా ఇదే కరెక్ట్ రూట్ అనుకుంటే మాత్రం..!


సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. రెండు దశాబ్దాల నుంచి కథానాయికగా రాణించడం అన్నది చాలా పెద్ద టాస్క్. సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. శ్రీ సినిమాతో మొదలైన ఆమె కెరీర్ ఇప్పటికీ తన పాత్రలతో అలరిస్తుంది. సినిమా పట్ల తమన్నాకి ఉన్న ప్యాషన్, అంకిత భావమే ఆమెను ఇక్కడిదాకా తీసుకొచ్చిందని చెప్పొచ్చు. ఒకప్పుడు స్టార్స్ అందరితో కలిసి నటించిన తమన్నా ఇప్పుడు సెలెక్టెడ్ సినిమాలు చేస్తుంది. బాలీవుడ్ లో వెబ్ సిరీస్ లతో కూడా అలరిస్తున్న అమ్మడు సౌత్ లో మాత్రం తన మార్క్ చాటే సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. లేటెస్ట్ గా తమన్నా ఓదెల 2 సినిమాలో నటించింది. అశోక్ తేజ డైరెక్ట్ చేసిన ఈ సినిమాకు సంపత్ నంది అన్నీ తానై నడిపించాడు. ఓదెల కమర్షియల్ ఫ్యాక్టర్స్ ని పక్కన పెడితే తమన్నా చేసిన ఈ అటెంప్ట్ కి ఆడియన్స్ ఇంప్రెస్ అవుతున్నారు. అంతేకాదు తమన్నా ఈ రూట్ లోనే వెళ్తే బెటర్ అని భావిస్తున్నారు. ఓదెల 2 కథ ఇదివరకు చాలా సినిమాల కథలను పోలి ఉ ందన్న టాక్ ఉన్నా తమన్నా ఇలానే ఫిమేల్ సెంట్రిక్ కథలతో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసే పాత్రలు చేస్తే బాగుంటుందని అనుకుంటున్నారు. తమన్నాలో ఉన్న అసలు నటి ఇలాంటి సినిమాలు చేసినప్పుడు మాత్రమే బయటకు వస్తుంది. ఐతే ఓదెల 2 సినిమా చేస్తున్న టైం లో తమన్నా కూడా ఇక మీదట లేడీ ఓరియెంటెడ్ సినిమాలే అది కూడా కాస్త డిఫరెంట్ గా ఉండేలా ప్లాన్ చేయాలని అనుకున్నదట. ఓదెల 2 అటెంప్ట్ కి తమన్నా వరకు మంచి మార్కులే పడ్డాయి. ఐతే నెక్స్ట్ సినిమాల్లో కథా బలం కూడా బాగుండే సినిమాలు చేస్తే తను పెట్టే ఎఫర్ట్ కి మించిన రిజల్ట్ వచ్చే ఛాన్స్ ఉంటుంది.



ఐతే ఇన్నేళ్ల కెరీర్ లో ఇప్పటికీ తమన్నాని లీడ్ రోల్ లో పెట్టి సినిమాలు చేస్తున్నారు

# స్టార్ హీరో డాటర్.. స్టన్ అయ్యేలా

బాలీవుడ్ సినిమా ప్రపంచంలో ఇటీవల కాలంలో స్టార్ హీరోలకు సంబంధించిన ఫ్యామిలీ మెంబర్స్ సినిమాల్లోకి కాస్త ఎక్కువగానే ఎంట్రీ ఇస్తున్నారు. ముఖ్యంగా స్టార్ డాటర్స్ అయితే నేటితరం గ్లామర్ హీరోయిన్స్ కి ఏ మాత్రం తక్కువ కాకుండా అడుగుపెడుతూ ఉండడం విశేషం. ఇక గత కొంత కాలంగా సైఫ్ అలీ ఖాన్ కూతురు కూడా గ్లామరస్ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును అందుకునే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న ఫోటోలకు కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఎలాంటి ఫోటోలు పోస్ట్ చేసిన కూడా నిమిషాల్లో వైరల్ అవ్వాల్సిందే. సారా అలీ ఖాన్ ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీ లో చాలా బిజీగా ఉన్న హీరోయిన్స్ లలో ఒకరు. మొదట బద్రీనాథ్ సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఆ తర్వాత సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా నేటి తరం యువ హీరోలతో అవకాశాలు అందుకుంటోంది. ఇక అప్పుడప్పుడు బికినీ అందాలతో కూడా షాక్ ఇస్తోంది. సోషల్ మీడియాలో కూడా ఈ బ్యూటీకి ఈ మధ్యకాలంలో ఫ్యాన్ ఫ్లవర్స్ ఒక్కసారిగా పెరిగి పోయారు. ఆమె పోస్ట్ చేస్తున్న ఫోటోలు చూస్తే ఎవరికైనా సరే దిమ్మతిరగాల్సిందే. రీసెంట్ గా మోకాళ్ళ మీద కూర్చుని ఉన్న ఒక ఫోటోలో చాలా స్టైలిష్ గా కనిపించింది. సారా గతంలో ఎప్పుడూ లేని విధంగా దర్శనమివ్వడంతో పాటు



ఒక అర్థవంతమైన క్యాప్షన్ కూడా ఇచ్చింది. నేను నా మోకాళ్ళమీద లేను.. కానీ ప్రస్తుతం డైమండ్స్ దొరుకుతున్నాయి అంటూ వివరణ ఇచ్చింది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# జిల్లనిపించిన గురు బ్యూటీ



విక్టరీ వెంకటేష్ నటించిన గురు చిత్రంతో తెలుగు వారికి పరిచయమైంది రితికా సింగ్. పాత్ర స్వభావానికి తగ్గట్టు రితిక మాస్ అప్పీల్ రఫ్ నేచుర్ ఆ మూవీకి పెద్ద ప్లస్ అయ్యాయి. నటిగా మంచి మార్కులే వేసారు క్రిటిక్స్. కానీ ఎందుకనో రితిక తెలుగు సినీపరిశ్రమలో క్లిక్ కాలేదు. ప్రస్తుతానికి తమిళంలోనే అడపాదడపా నటిస్తోంది. ఏడాది కాలంగా ఆశించినంత పెద్ద అవకాశాల్ని అయితే అందుకోలేదు. అయితే ఇతర నాయికలకు ధీటుగా సోషల్ మీడియాలో కొన్ని టీజింగ్ వీడియోలు ఫోటోలను షేర్ చేస్తూ అభిమానుల్ని ఆటపట్టిస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com